బస్తీల అభివృద్ధికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

గొల్లకొమరయ్య కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 17: నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, పేదలు నివసించే బస్తీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి మంగళవారం ఆయన బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాలుపై అదనపు అంతస్తు నిర్మాణం, పవర్ బోర్‌కు మరమ్మతులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని, ఇండ్ల ఎదుట ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడం, చెట్టు కొమ్మలను తొలగింపు, వీధి దీపాలు వెలగడం లేదని, మెయిన్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని బస్తీ కమిటీ అధ్యక్షుడు కేఎం.కృష్ణ, కార్యదర్శి ఈ.నర్సింగ్‌రావు ఎమ్మెల్యే వివరించారు. వెంటనే తగిన చర్యలను తీసుకోవాలని, స్థానికులకు అవసరమైన పనులను ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే తలసాని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన బస్తీ నాయకుడు భాగ్యరాజ్‌ను ఆయన పరామర్శించారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, డీఈఈ ఆంజనేయులు, జలమండలి డీజీఎం ఆశిశ్, గొల్లకొమరయ్య కాలనీ బస్తీ కమిటీ కోశాధికారి వినోద్, జనార్ధన్, శంకర్, నర్సింగ్‌రావు, శ్రీధర్, అభిలాశ్, సన్నిరాజ్, బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్ రాజు, నాయకులు కే.లక్ష్మిపతి, విజయ్‌శంకర్, శ్రీను, వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

మహంకాళి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో.. కింగ్స్ దర్బార్ చౌరస్తాతో పాటు మార్కెట్, రైల్వే స్టేషన్ రోడ్లలో రోడ్డు, ఫుట్‌పాత్‌లపై వెలసిన వ్యాపారాలు

ఓ చోట సాఫీగా.. మరో చోట రద్దీగా..

రోడ్లు, ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు
రోడ్లపైనే నడక సాగిస్తున్న పాదచారులు
ఇప్పుడిప్పుడే ఫలితాలనిస్తున్న ట్రాఫిక్ పోలీసుల రోప్‌వే

బేగంపేట్, డిసెంబర్ 17: సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న రోప్‌వే కొన్ని ప్రాంతాల్లో సత్ఫలితాలిస్తున్నాయి. ఏండ్ల తరబడి ఫుట్‌పాత్‌లపై వ్యాపారులు తమ వ్యాపార ఉత్పత్తులు పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాల్లో సందర్శకులు రోడ్లపైనే నడక సాగించాల్సి వచ్చేది. ఏ షాపు, షోరూంకు వెళ్లాలన్నా రోడ్లపై నడుచుకుంటూ వెళ్లేవారు. ప్రస్తుతం నగర ట్రాఫిక్ కమిషనర్ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు చేపట్టిన రోప్‌వే(ఫుట్‌పాత్‌లపై వెలసిన వ్యాపారా సామగ్రిని తొలగింపు) కారణంగా కొన్ని ప్రదేశాల్లో ఫలితాలు కనిపిస్తున్నాయి. ఎంతో కాలంగా సికింద్రాబాద్ ప్యారడైజ్ చౌరస్తాలో నాలుగు ప్రధాన రోడ్లపై వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి తమ వ్యాపార ఉత్పత్తులు పెట్టేవారు. కానీ ప్రస్తుతం ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు, బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ప్యారడైజ్ చౌరస్తాతో పాటు, కిమ్స్ ఆసుపత్రి లైన్, బేగంపేట్, ప్రకాశ్‌నగర్ ప్రధాన రహదారి, పీజీ రోడ్డులో రోడ్డుపై, ఫుట్‌పాత్‌లపై ఆక్రమంగా వెలసిన వ్యాపారాలు, దుకాణాల ఎదుట ఫుట్‌పాత్‌లపై పెట్టిన వ్యాపార ఉత్పత్తులను పూర్తిగా తొలగిస్తున్నారు. దీంతో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలు, వీధులు విదేశాల్లో మాదిరిగా నీట్‌గా కనిపిస్తున్నాయి. దీటితో పాటు పాదచారులు ఏ ఇబ్బంది లేకుండా ఫుట్‌పాత్‌లపై రాకపోకలు కొనసాగిస్తున్నారు.

ఇందుకు భిన్నంగా మహంకాళి ట్రాఫిక్ పరిధి..

బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పరిస్థితి అలా ఉంటే మహంకాళి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పరిస్థితి మరోలా ఉంది. ఇక్కడ మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఉపా శంకర్ కొనసాగుతున్నారు. ఈ మహంకాళి ఏరియా పరిధిలో ఎక్కడ చూసినా ఫుట్‌పాత్ ఆక్రమణలు, రోడ్లపై తోపుడు బండ్లు, రోడ్డు మధ్యలో, రోడ్డుకు ఇరువైపులా వ్యాపార ఉత్పత్తులు, ఇతర వ్యాపారాలు నిత్యం రోడ్లపైనే నిర్వహిస్తున్నారు. ఇక్కడి ట్రాఫిక్ పోలీసులు తూతూ మంత్రంగా ఆక్రమణలు తొలగిస్తున్నారు. దీంతో ఇక్కడ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ మహంకాళి ట్రాఫిక్ పీఎస్ పరిధిలోనే నిత్యం ట్రాఫిక్‌జాం సమస్యలు అధికంగా ఉత్పన్నమవుతున్నాయి. ఏసీపీ శంకర్‌రాజు ఆదేశాలు కూడా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉపా శంకర్ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఏదీ ఏమైనా బేగంపేట్ మాదిరిగా మహంకాళి ఏరియా కూడా ఉండాలని స్థానికులు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

ఫుట్‌పాత్‌పై సాఫీగా వెళ్లొచ్చు..

సికింద్రాబాద్ ప్యారడైజ్‌లో ముప్పై ఏండ్లుగా వ్యాపారం చేస్తున్నా. ఎప్పుడు ఫుట్‌పాత్‌లపై వ్యాపార ఉత్పత్తులతో నిండి ఉండేవి. వారం రోజులుగా ఫుట్‌పాత్‌లను చూస్తుంటే విదేశాల మాదిరిగా నీట్‌గా కనిపిస్తున్నాయి.. వీటిపై సాఫీగా నడక సాగించొచ్చు. నగరమంతా ఇలాగే ఉంటే ట్రాఫిక్ సమస్యలు తొలగి పోవడంతో పాటు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి.

- అశోక్, స్థానిక వ్యాపారి

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 17: తార్నాక డివిజన్ సిరిపురి కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డికి ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆమె కాలనీలో మంగళవారం పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో వరద నీరు నిలిచిపోకుండా సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలనీలో ఉన్న బాక్స్ డ్రెయిన్‌ను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. ఈ పనులకు సుమారు రూ.1.27 కోట్లు అవసరమున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు.

సిరిపురి కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత

కార్యాచరణను వేగవంతం చేసి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

తార్నాక జంక్షన్ పునరుద్ధరణ పనుల పరిశీలన

తార్నాక జంక్షన్ పునరుద్ధరణ పనులను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా మూసిన తార్నాక జంక్షన్‌ను వచ్చే నెల నాటికి వాహనాల రాకపోకలకోసం పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న డివైడర్ల తొలగింపు, ఇతర మార్పు పనులను జీహెచ్ఎంసీ ఇప్పటికే ప్రారంభించిందని చెప్పారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు జీహెచ్ఎంసీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

అడ్డగుట్ట, డిసెంబర్ 17 : ప్రభుత్వం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి బీఆర్ఎస్ పార్టీశ్రేణులతో కలిసి మంగళవారం తుకారాంగేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనను గాలికి వదిలేసి కక్ష్యసాధింపు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, మధు, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మనోహర్, ఎల్లయ్య, అమర్ బాన్సోడే, మహ్మద్, ఇస్మాయిల్, రామప్పచారి, దేవయ్య, వసంత, మహేశ్వరి పాల్గొన్నారు.

మెట్టుగూడలో..

లగచర్ల రైతులపై బనాయించిన కేసులకు వ్యతిరేకంగా మెట్టుగూడ చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత పార్టీశ్రేణులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఆమె వినతిపత్రాన్ని అందజేశారు.

మెట్టుగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

అంబేద్కర్ విగ్రహానికి వినతి

సికింద్రాబాద్ : లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగా సికింద్రాబాద్ కార్పొరేటర్లు మంగళవారం సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న రైతన్నల అణచివేతకు నిరసనగా సీతాఫల్‌మండిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ శైలజ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజాసుందర్, జాకీర్, శైలేందర్, సాయియాదవ్, సాగర్, సాయి, సాగర్‌గౌడ్, మహిళా నాయకులు లలిత, అర్చన పాల్గొన్నారు.

'ఓపెన్ బర్నింగ్'

నియంత్రణపై వర్క్‌షాప్

అమీర్‌పేట్, డిసెంబర్ 17: వ్యవసాయ, పరిశ్రమలకు చెందిన వ్యర్థాల బహిరంగ దహనాల వల్ల పర్యావరణం హానికారక ప్రభావాలకు లోనవుతోందని వక్తలు పేర్కొన్నారు. సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం వివిధ రకాల వ్యర్థాలను బహిరంగంగా దహనం చేస్తుండడం చోటు చేసుకుంటున్న పర్యావరణ ప్రభావంపై పీసీబీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో వర్క్‌షాప్ జరిగింది. వ్యవసాయ వ్యర్థాలు, పారిశ్రామిక ప్రక్రియలు, పంటలను కాల్చడం, తదితర వంటి వాటిని బహిరంగంగా దహనం చేస్తుండడం ద్వారా పర్యావరణానికి తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, ఇటువంటి దహనాల ద్వారా చేకూరే దుష్ప్రభావాలను వాయు కాలుష్య నియంత్రణ పరికరాల వినియోగం వల్ల అదుపులోకి తేవచ్చని ఐఐటీ ముంబై పొఫెసర్ అనురాగ్ గర్గ్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ పల్మనాలజిస్ట్ మూడ్ నారాయణ్, నాగారం పురపాలక సంఘం కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, పర్యావరణ కన్సల్టెంట్ ఆర్.సుధీర్, టీజీపీసీబీ సీనియర్ సోషల్ సైంటిస్ట్ ప్రసన్నకుమార్‌తో పాటు పర్యావరణవేత్తలు, స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

దూరవిద్య ఎంసీపీ

బ్యాక్‌లాగ్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 17: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే ఎంసీఏ బ్యాక్‌లాగ్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ (ఇయర్‌వైజ్) అన్ని సంవత్సరాల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వచ్చే నెల 17 నుంచి
పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షల ప్రాథమిక తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, బిలిబ్ఐఎస్సీ, బీసీజే, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల తేదీలను ప్రాథమికంగా ఖరారు చేశామని, పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బహిరంగ సభకు
అనుమతించండి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 17: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిరుద్యోగ విద్యార్థి గర్జన బహిరంగసభ నిర్వహణకు అనుమతించాలని బీఆర్ఎస్వీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, కేవలం ఆరువేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని మండిపడ్డారు. నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని దుయ్యబట్టారు. నిరుద్యోగుల పక్షాన నిరుద్యోగ విద్యార్థి గర్జన బహిరంగసభలను బుధవారం, శనివారాల్లో సాయంత్రం ఐదు గంటలకు ఆర్ట్స్ కళాశాల వేదికగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలకు విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్వీ నాయకులు జంగయ్య, రాజేశ్, రమేశ్, నరేశ్, నాగరాజు, శ్రీమాన్, మిథున్, శ్రీకాంత్, నాగేందర్, అవినాశ్, రామకృష్ణ, సందీప్, హరీశ్, పవన్, సాయి, రాఘవ, నార్సింగ్ పాల్గొన్నారు.

ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలి

చిక్కడపల్లి, డిసెంబర్17 : తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల, పెన్షనర్ల డిమాండ్ 010 పద్దు ద్వారా జీతాలు, పెన్షన్లు ట్రెజరీ నుంచి ప్రభుత్వం చెల్లించాలని గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల సంఘం సమావేశం మంగళవారం త్యాగరాయ గాణసభలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా కొక్కుల దేవేందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సోమశివయ్య, కోశాధికారి దాచెపల్లి బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వర రావు, పి.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా షఫీ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులను త్వరలో ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తుమ్మ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ తమకు సాలరీ గ్రాంట్స్ ద్వారా జీతాలు, పెన్షన్స్ ప్రభుత్వం చెల్లిస్తుందని, 010 పద్దు ద్వారా జీతాలు, పెన్షన్స్ చెల్లించాలని ముఖ్యమంత్రి, మంత్రులకు వినతి పత్రాలను ఇచ్చామని, ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవందర్‌తో పాటు కమిటీ సభ్యులను గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయోధ్య, మహేందర్ అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేందర్

కార్మికుల కేటగిరి మార్పు చేపట్టాలి

చిక్కడపల్లి, డిసెంబర్17 : వాటర్‌వర్క్స్‌లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికుల కేటగిరి మార్చి జీతాలు పెంచాలని హెచ్ ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికుల కేటగిరి మార్పు చేయకుంటే ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ కార్యవర్గ సమావేశం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ వాటర్‌వర్క్స్‌లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికులు చాలీ, చాలనీ వేతనాల(రూ. 13,500)తో బతుకడం కష్టం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2023 ఆగస్టు జీ.ఓ.60 ద్వారా వేతనాలు పెంచిన సందర్భంగా అధికారులు కేటగిరి-2 చేర్చాల్సిన కార్మికులను కేటగిరి-1లో చేర్చడం ద్వారా ప్రతి కార్మికుడికి నెలకు రూ.4000 నష్టపోతున్నారని తెలిపారు. కనుక అధికారులు తప్పిదాన్ని సరిదిద్ది కేటగిరి మార్చి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మీటర్ రీడర్స్, గార్డెన్ వర్కర్స్‌కు జీతాలు పెంచాలని, ఓటీ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఎస్‌టీపీ కార్మికులకు ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే బోర్డు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, ఆంజనేయులు, రమేశ్, వీరాస్వామి, బాల్‌రాజ్ సురేశ్, ప్రవీణ్, యాదగిరి, విజయ్, రమాదేవి, తార, బాబు, అశోక్, ఈశ్వర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు నారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్

ఎస్సీ వర్గీకరణను ఆమోదించి అమలు చేయాలి

చిక్కడపల్లి, డిసెంబర్17: ఎస్సీ వర్గీకరణను ఆమోదించి అంసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. పీఏడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఎస్సీ వర్గీకరణ – సుప్రీంకోర్టు తీర్పు– అమలు'పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి జస్టిస్ చంద్రకుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, పీవో డబ్ల్యు జాతీయ అధ్యక్షురాలు సంధ్య, రైతు స్వరాజ వేదిక కనగంటి రవి హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై పాలక వర్గాలు రెండు ప్రధానమైన సమూహాల మధ్య వైరుధ్యాన్ని పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అంటే మాదిగ, మాల సామాజిక వర్గాల సమస్యగా చూస్తున్నారని, కానీ ఇది మిగిలిన 57 ఉపకులాల సమస్య అనే విషయాన్ని మరుస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ముసాయిదాను ప్రవేశపెట్టి తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదంతో పార్లమెంటులో చట్టం చేసి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ ప్రకటనల్లో ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌని ఐలయ్య, పీడీఎస్‌యూ నాయకులు నాగరాజు, మహేశ్, విజయ్, నవీన్, శ్యామ్, సందీప్, శ్రీను, ఝాన్సీ, సుష్మంత్, రఫీ, నవీన్ పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ

సనత్‌నగర్ మాడల్‌కాలనీకి చెందిన మానవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులను పంపిణీ చేశారు. ఎర్రగడ్డలోని (ఐఎంహెచ్) మానసిక చికిత్సాలయంలోని ఇన్, అవుట్ పేషెంట్లు 200 మందికి వీటిని అందించేందుకు వీలుగా మంగళవారం ఉదయం దవాఖాన సూపరింటెండెంట్, ఆర్ఎంవోలకు ఈ రగ్గులను అందజేసినట్లు మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు తెలిపారు.

- అమీర్‌పేట్, డిసెంబర్ 17

ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోంది

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 17: రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగ బాలు మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతుల తరపున ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాలలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగ బాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు బనాయించిందన్నారు. వారిని జైళ్లలో నిర్బంధించి, కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాసిందని దుయ్యబట్టారు. ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వలన దళిత, గిరిజనులు తీవ్ర అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజక వర్గమైన కొడంగల్‌లోని లగచర్లలో రైతుల భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు కల్పించి, అక్కడున్న ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న ఘనత రేవంత్ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. ఒకసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని చెబుతూ రైతన్నల భూములను అదానీ, తన అల్లుడికి అప్పజెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తమ భూములను లాక్కోవద్దని పది నెలలుగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా వారిపై అరాచకాలకు తెరలేపారని దుయ్యబట్టారు. రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేసి, వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు చందు, జంగయ్య, రాజేశ్, శివకుమార్, నాగరాజు, మిథున్, రామకృష్ణ, నాగేందర్, అవినాశ్, శ్రీకాంత్, సూర్యప్రకాశ్, సందీప్, రమేశ్, నాగరాజు, రాజ్‌కుమార్, మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావని

ఫుట్‌పాత్ నిర్మాణ పనుల పరిశీలన

చిక్కడపల్లి, డిసెంబర్17 : గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ చౌరస్తా నుంచి అశోక్‌నగర్ బ్రిడ్జి వరకు ప్రధాన రహదారిలో నిర్మాణంలో వున్న ఫుట్‌పాత్ పనులను మంగ